
# జీర్ణతృణం

నిడదవోలు మాలతి



"ఒక తల్లి పదిమంది బిడ్డల్ని సాకుతుందిగాని పదిమంది పిల్లలు ఒకతల్లిని చూసుకోలేకుండా ఉన్నారు. – అంది కనకవల్లి. ఎదురు అరుగుమీద కూచున్న యువకుడు విరగబడి నవ్వేడు. "అలా అంటేనే నొప్పుకోను మేడమ్" ఎందుకంటే. పదిమంది పిల్లలు ఉన్నప్పుడు ఒక్కొక్కళ్ళ దగ్గిర ఒక్కొక్క నెలున్నా సరిపోతుంది కాదా?" అన్నాడు.

"అదేనాయనా నే నంటున్నది. తల్లినికూడా తలోకనెలా పంచుకోవాలని చూస్తారుకాని తన వంత వాణ్ణిచేసిన తల్లిని తనదగ్గిరే ఉంచుకుంటే ఏం అని ఒక్కడూ ఆలోచించడు." అనేసి కనకవల్లి లోపలికి వెళ్ళిపోయింది.

ఆ యువకుడికి సూటిగానే తగిలిందేమో అక్కణ్ణుంచి అతడుకూడా లేచివెళ్ళిపోయాడు.

ఆవిడ అపూర్వ ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా పనిచేసింది. ఆవిడదగ్గర ఒకటోబడి రెండోబడి చదువుకున్న వాళ్లలో ఇప్పుడు క్లాస్ వన్ క్లాస్ టూ ఆఫీసర్లయిన వాళ్ళున్నారు. చెట్టంతఎదిగినా చేతికందని కొడుకు లున్నారు!

ఆవిడకిచ్చే డెబ్బయి రూపాయలకోసం జిల్లా బోర్డువాళ్ళు ఆవిడకి ఆజిల్లాఅంతా చూపించారు. ఇప్పుడావిడ తనకి పింఛనుగా రావలసిన ఇరవై రూపాయల కోసం అప్పుడప్పుడు తిరగవలసి వస్తోంది. సర్వీసు రిజిస్టరులో ఎంట్రీలు "టాలీ" కాలేదు. అది సెటిలయితేకాని పింఛను శాంక్షన్ కాదు. ఆ విషయమై ఆవిడ వాకబు చెయ్యడానికి వచ్చిందక్కడికి.

ఆ స్కూలుకి ఆ యువకుడు కొత్తగా హెడ్ మాస్టర్‌గా వచ్చేడు. నెల ముప్పైరోజులూ ఎదురుచూస్తే వచ్చే ఇరవై రూపాయల కోసం ఆవిడ అంతగా తంటాలు పడటం తొందర పడటం అతనికి ఆశ్చర్యం కలిగించింది.

"మీకేవిటి మోహం. – మీ పిల్లలు తలో రెండు రూపాయలు వేసుకున్నా ఇరవై రూపాయలు అవుతుంది. ఈ పెన్షన్ కోసం ఎందుకింత బాధపడతారు. వచ్చినప్పుడే వస్తుంది." అన్నాడు కనకవల్లితో. స్కూల్లో ఆవిడ వచ్చిన మొదటిరోజున.

కనకవల్లి నవ్వి వూరుకుంది.

అతను ఉత్సాహవంతుడైన యువకుడు. అందుచేత ఆ సాయంత్రం వాళ్ళింటికి వెళ్లాడు చనువుగా.

"మీ పెద్దబ్బాయి ఏంచేస్తున్నాడండీ?" అని అడిగాడు కౌతుకంతో.

"పేరు మోసిన ఇంజినీరు." అందావిడ.

రెండో అతను.
పెద డాకరు.
మూడో వాడు!
మహా నటుడు.
నాలుగో వాడు!
అమ్మాయి.

అతను ఏదో అడగబోయి ఆగిపోయాడు ఆమె చిన్నగా నవ్వింది. "మీకింకా పెళ్ళి కాలేదా బాబూ!"

లేదండీ

అందుకే అమ్మాయి గురించి అడగబోయి ఆగిపోయాను.

అతను సిగ్గుపడ్డాడు

"అయినా చెప్పాలి తన భాగానికొచ్చిన మూడెకరాలపొలం అమ్మేసి, అమెరికా వెళ్ళిపోయింది"

చూశారండీ. మీ పిల్లలందరూ చదువుల పరవ్యాకులై విలసిల్లుతున్నారు. మిమ్మల్నెవరూ అనుకోలేదు.

కనకవల్లి అతడి మాటలు తడువుతూ అంది "వాళ్ళెందుకనడం - నాయనా! నేను అందుకొప్పులేదను కూడనూ!"


అతడు వదిలిపెటలేదు. "ఈ నాటికి మా మేనత్త గుమ్మంలోకొస్తే మా నాన్నగారు ఇల్లెక్కలేకపోతే చెట్టునకాసిన ఓ కొబ్బరికాయ చేతిలో పెట్టి పంపిస్తారు. నా చేటుకు నేను మా అమ్మ ఎదురు చెప్పలేదింతవరకూ." అన్నాడు.

"ఇంతవరకూ..." అందామె కళ్ళతో ఒకే ఒక మెరుపు మెరిపించి.

అతడు గతుక్కుమన్నాడు.

"లాభంలేదుబాబూ పదిమందిపిల్లల బాధ్యత ఒకతల్లి వహించదికాని ఒకతల్లిని పదిమంది పిల్లలు కనిపెటలేరు. అది ఈ శతాబ్దపునీతి." అని కనకవల్లి అతడిని ఆలోచించుకొమ్మని లోపలికి వెళ్ళిపోయింది.

మరాడు మళ్ళి ఆవిడ స్కూలుకి వెళ్ళింది. ఆవిడ పనిచేసిననాటి గుమాస్తా రిటైరయి పోయేడు టీచర్లందరూ మారిపోయారు. స్కూలు భవనం కొంతవరకూ పాడుబడిపోయింది. అప్పటి హెడ్‌మిస్ట్రెస్ చనిపోయిందట.




ఆ పాత రికార్డులన్నీ దుమ్ముకొట్టుకునిపోయి ఉన్నాయి. కొన్ని చెదలు తినేశాయి. మూడు రోజులు వెతికితేకాని తనకి కావలసిన ఫైలు కనిపించలేదు. ఇద్దరూ ఫ్యూన్సుని పెట్టుకుని ఆ దుమ్మంతా దులిపించి ఆ రికార్డు వర్ధించారు. నాలుగు గంటలపైన వంచినతల ఎత్తకుండా వెతికితేకాని ఆవిడ తాలూకు కాగితాలు దొరకలేదు. ఆవిడ పనిచేస్తున్న తీరు చూసి యువకుడైన హెడ్‌మాస్టరు. "ఎంతైనా పాతవాళ్ళదగ్గిర నేర్చుకోవలసింది చాలా ఉంది" అనుకున్నాడు.

అంతలోనే అతడికో విషయం గుర్తుకొచ్చింది. అన్నట్టు చెప్పడం మర్చిపోయానండోయ్ ఒక్కసారి ఇలారండి గత ఇరవై అయిదేళ్ళుగా ఈ ఊళ్ళో కాకపోయినా కనీసం ఈ స్కూల్లో మీ పేరు నిలబెట్టినదేదో చూద్దురుగాని... అన్నాడు. దా దా.. చెయ్యి పుచ్చుకుని లాక్కెళ్ళినంత పనిచేస్తూ.

అతను ప్రదర్శించే ఉత్సుకతలో సాధారణమైన విషం ఎంత ఉంటుందో అంచనా వేసుకుంటూ ఆమె అతడిని అనుసరించింది. అతడు స్కూలు ఆవరణలో పూల మొక్కలలో నుంచి ఓ మూలకి తీసుకు వెళ్ళాడు

"చూడండి". ఇంద్రజాల విద్యలో ఏమాత్రమైన ప్రక్రియ మొదటిసారిగా జయప్రదంగా ప్రదర్శించిన యువ ఇంద్రజాలికుడిలా నిలుచున్నాడు. అతడు అంత గర్వంగా అంత విశేషంగా చూపించిన ఆ దృశ్యం - కనకవల్లికి మామూలు గడ్డిగా మాత్రమే కనిపించింది ప్రథమ వీక్షణంలో. కాకపోతే మన తెలుగుగడ్డ మీద ముళ్ళకుల్లా కాళ్ళలో గుచ్చుకుపోయే మొండి మొక్కలుగా కాక అంతా ఒక సమానంగా కత్తిరించబడి నాటినట్టున్నది. ఒక మంచి ఆకుపచ్చని ముఖమల్ తివాసీ పరిచినట్టు ఉంది. బాగా ఎండ పడుతున్న ప్రదేశంలో పల్లంలో ఒత్తుగా నాటిన వరిచేనులా మెరిసిపోతోంది. నీరెండలో.


"చాలా బాగా వుంది". అంది కనకవల్లి అది అతడి ప్రత్యేకతకింద లెక్కించి. అతడి మొహంలో దివ్యప్రభలు వెదజల్లుతున్న ఘనవిజయం కూడా అదే. కంట తడిపెడుతూ ఆ యువకుడు మాత్రం ఆవిడ అభిప్రాయాలు అంతగా పట్టించుకోలేదు.

"వీరయ్య పర్మిట్లు ఈ బాయలకు రానివ్వడు - కనకమ్మగారి గడ్డి - చెయ్యేయ్యడానికి వీల్లేదు, అంటాడు"

కనకవల్లి ఉలికిపడింది.. "ఏంటిటీ! అన్న ఆ ప్రశ్న అప్రయత్నంగానే వెలువడింది.

"ఈ గరికనాటు మీరే తెచ్చి వేశారుట. ఇక్కడ ఈ స్కూల్లో ఉద్యోగం చేసిన ఏ టీచరూ ఈ మాట వినకుండా వుండడు. "కనకమ్మగారి గడ్డి. కోయడానికి వీల్లేదు". అని. మొదట్లో నేను నవ్వేను. కాని అందులో నవ్వవలసినదేమీ లేదనిపిస్తోంది నాకు. నిజంగా ఇది చాలా రేర్ వెరైటీట .."

కనకవల్లి అతడు మాటాడుకుంటూ మళ్ళీ ఆఫీసుకు వచ్చేరు. కనకవల్లి తనకి కావలసిన విషయం నోట్ చేసుకుని. అఫీషియల్‌గా పైవారికి ఆ విషయం వీలైనంత తొందరలో అందజేయమని అతడిని హెచ్చరించి. తన నివాసం చేరుకుంది.





హంపీ శిల్పాలు ఫొటో: వై. ఎల్. యన్. రావు, హైదరాబాద్

# జీర్ణత్రాణం

ఆ రాత్రి మంచంమీద పెరట్లో పేరుకుని ఆకాశంలో నక్షత్రాలను చూస్తూ ఆరోజు స్కూల్లో కనకవల్లికి ఆకునత్యవిశిలానీ జ్ఞాపకం వచ్చింది. అయితేదానికి తనపేరెలా వచ్చింది? తనఇంట్లో అసలు మొక్కలే లేవే. తనకి అంత ఇంటరెస్టూ లేదు. అది ఎలావచ్చింది? ఒకవేళ వేరే "కనకమ్మ" ఎవరైనా ఉన్నారా? అక్కడ తోట మాలిపేరు వీరయ్యా? ఈ జిల్లాబోర్డు వాళ్లు పిల్లి పిల్లల్ని తిప్పినట్టు తనబిలిచ్చడంతో అసలుఎవర్నీ గుర్తు చేసుకోవడమే పెద్ద కష్టమైపోతూంది

......ఆలోచించగా ఒకవిషయం గుర్తుకొచ్చింది. తను ఈ ఊర్లోఉండగా ఒకదాతుడు ఆ స్కూలుభవనం కోసం పదివేలరూపాయలు విరాళంగా ఇచ్చాడు. స్థలం అంతకు ముందే మునిసిపాలిటీవారు దానం చేశారు. అందుచేత అదేస్థలంలో అంతవరకూఉన్న పశువుల పాకల్ని తీసేసి భవన నిర్మాణం ప్రారంభించారు. కంట్రాక్టరు స్వంతభవనం కూడా దాంతోబాటే ప్రారంభించడంచేత రెండూ త్వరలోనే పూర్తి అయిపోయాయి. ఆ హెడ్ మిస్ట్రెస్‌కికూడా మొంచిచేస్తు ఉండడంచేత ఇంత అందమైన భవనంలో ఒకవేపుకి చిన్నతోటవేస్తే బాగుంటుందని. వీలైన వాళ్ళందరూ మంచి మంచి రకాలమొక్కలు తేవాలని ఆదేశించింది. చాలామంది గులాబీలూ, చామంతులూ, దగ్గిర్నించి "సీతమ్మవారి జడల" వరకూ చాలా రకాలు తెచ్చారు.

తానుమాత్రం ఏమీ తీసుకుపోలేదు. "ఏంపండీ! మీరేమీ తేలేదేం?" అని హెడ్ మిస్ట్రెస్ అడిగినపుడుకూడా, నవ్వుతూనే "మిమ్ము తెలుసుగదండీ. మా యింట్లోనే కాదు కదా సనావృదారిలో గడ్డిపరకలైనా లేవు ఏరుకు రావడానికి" అంది. అలా తేలిగ్గా అనేసిందేకాని నిజానికి కానొచ్చేదారిలో ఒక దొరబంగళా వుంది. ఆ బంగళాలో వింతైన మొక్కల తోటలున్నాయని జనం చెప్పుకుంటారుకూడా. కనకవల్లి ఆ సంగతి మర్చిపోయింది. భారతీయతత్త్వజ్ఞానం క్షుణ్ణంగా అవలోకించాలనే అభిప్రాయంతో ఆ చిన్న వల్లెలో చిన్నబంగళా కట్టుకుని స్థిరపడిపోయిన ఆ దొరగారికిపగిస పెద్ద కుక్క ఉందనీ. ఎవరైనా దగ్గరకెళ్తే కాల్చేస్తాడని ఒక అసత్యపత వాడుకలో ఉండడంచేత ఎవరూ ఆ చాయలకి పోయేవారుకాదు. ప్యత హాగా తనచుట్టూ గోడ నిర్మించుకుని అందులోనే చక్రవర్తి అయున, కనకవల్లికి ఆ దొర గురించి యోచించే ఓపికా, అవసరమూ అసలు లేకపోయాయి.

అలాటి సమయంలో దొరగారు హఠాత్తుగా తనువు చాలించడమూ, ఆ సుసరి సంబంధించిన వాళ్ళెవరోవచ్చి ఇంటికి సీలువేసి "ఇక్కా అమ్మబడును. వివరములకు..." అంటూ దగ్గిరే పట్నంలో చిరునామాతో సహా బోర్డువేసి వెళ్ళిపోవడమూ, కాంపౌండ్ వాల్ దాటి పశువుల వంటివి లోపలికి ఆ తోట సర్వనాశనం చేయ్యడమూ వెంటవెంటనే జరిగిపోయాయి. అప్పటికి స్కూలు భవనం ప్రారంభించి ఆరు నెలలవుతుందేమో — మొక్కలగొడవ దాదాపు అందరూ మర్చిపోయారు. ఆ మాలి అప్పటికి పాతికసిమెటులు దాటకుండా, పిచ్చిపోస్తూ, తాను (కష్టపడకుండా) బతుకుతూ ఉన్నాడు.

అటువంటిరోజుల్లో కనకవల్లి యాదాలాపంగా ఒకరోజు స్కూలుముందునుంచి ఆ పడిపోయిన గోడవేపు చూడడం తటస్థించింది. వెంటనే అప్రయత్నంగా చెప్పుకునే ఆబంగళాలోని తోటవిషయంజ్ఞాపకంవచ్చి, "ఏముందో చూదాం" అని తొంగి చూసింది. అనిద అనుకున్నట్టు బృందావనానికి దీటుగాగల సుందర నందనోద్యానం కానరాలేదక్కడ. పిల్లైనవి మొక్కలు కిల్లలు పీకెయ్యగా, మిగిలినవి పశువులు తినివేయగా గతవైభవాన్ని ఛాయామాత్రంగా తెలియజేసే శిథిలాలు మాత్రమే మిగిలేయి. కనకవల్లి అలా చూడగా చూడగా ఒకమూల గేటుప్రక్కనుంచి గోడ పొడుగునా పాకిన చిత్రమైన గరిక కనిపించింది. ఈ శిథిలవాటికలో పునరుజ్జీవనానికి అర్హత కలిగింది ఇదొక్కటే అనుకుంది కనకవల్లి రెండు గడ్డి పరకల్ని పీకి చూస్తూ.

మర్నాడు దాదాపు వేళాకోళం అనిపించేటంత ఓపికతో వాటిని జాగ్రత్తగా స్కూలుకి తీసుకొనివెళ్ళి వీరయ్య చేతికిచ్చింది నాతమని. వారం రోజులనాడు ఆ రెండు పరకలూ పిల్లల్ని పెటడమే కాకుండా మంచి మెరిసిపదే రంగు పుంజుకోవడం చూసి తనకే ఆశ్చర్యంవేసింది.

"...అన్నందుకు అక్షరాలా గడ్డి వరకలే తెచ్చారు, కాని బాగుంది లెండి", అంది హెడ్ మిస్ట్రెస్.

అంతే, ఆ గరికన్ను ఎక్కువగా "మీరు. ఈ లాన్‌ద్వారా అందరికి గుర్తుండి పోతారులెండి" అని ఎవరైనా అనితుంటే అది చాలా హాస్యాస్పదంగా ఉండేది. కాని ఆమాట వినడానికి పాతికేళ్ళ తరవాత తనుమళ్లీ ఇక్కడికి రావడం,

ఆమెద మనసంతా ఒకవిధమైన ఆనందంతో నిండి పోయింది. అది పదిమంది పిల్లలు విజ్ఞాన విధులలో సాధించిన ఔన్నత్యంగురించి తలపోసినపుడు కలిగే సంతోషం కాదు,!


3 నెలలవరకు ఉచిత బహుమతి

శ్రీ ౦ సౌందర్యము కాశ్మీర్ అద్దచీరెలు, ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు, రంగులలో సీజనుకు తాజాగా వచ్చినవి, పెద్ద సైజు, మావద్ద మాత్రమేఉన్నవి. వెల డీలక్సు 1చీరె రూ 11/-లు 2చీరెలు రూ 20/-లు 3 చీరెలు రూ 28/-లు 4చీరెలు రూ 36/- లు. రెండు లేక ఎక్కువ చీరెలు ఆర్డరిచ్చిన వారికి ఒక బ్లౌజు ముక్క ఉచితము. ఆర్డర్లు పోస్టు పార్సెలుద్వారా పంపబడును.



ARVIND AGENCIES. (A JW-22)
P. O. Box No. 1408 Delhi-6